## టిడిపితోనే మహిళలకు సంక్షేమం అభివృద్ధి : టీజీ భరత్



**కర్నూలు న్యూసిటి, జనవరి 25, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే మహిళలకు సంక్షేమం, అభివృద్ధి ఉంటాయని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ టీజీ భరత్ అన్నారు. గురువారం నగరంలోని 22వ వార్డు అరోర నగర్‌కు చెందిన మహిళలు మౌర్యాఇన్‌లో టీజీ భరత్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టీజీ భరత్ వీరికి కండువాఉ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు. రోజు రోజు టిడిపికి ప్రజల్లో అదరణ పెరుగుతుందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు ఎంతో లబ్దిచేకూరుతుందన్నారు. స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి రూ.1500 లు అందించడంతో పాటు ఎన్నో మంచి పథకాలు టిడిపి మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందన్నారు. కర్నూలులో తనను గెలిపిస్తే ప్రజలకు మెరుగైన పాలన అందిస్తానని మామి ఇచ్చారు. నిరుద్యోగ యువతకు అండగా ఉండి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని భరోసా ఇచ్చారు. ఈకార్య క్రమంలో వార్డు టిడిపి నేతలు శ్రీదర్, విష్ణు, వంశీ, వణిత, దీపిక, చైతన్యలు పాల్గొన్నారు.

## గణతంత్రోత్సవానికి ఏర్పాట్లు

*: పరేడ్ రిహార్సల్స్‌ను పరిశీలించిన ఎస్పీ కృష్ణకాంత్*

**కర్నూలు, జనవరి 25, ప్రభాతవార్త :** గణతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పేరడ్ మైదానంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకల పరేడ్ రిహార్సల్స్ పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా పరేడ్ రిహార్సల్స్‌కు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ హాజరై, గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ పతాకం ఆవిష్కరణ, పరేడ్ రిహార్సల్స్, అతిధుల గ్యాలరీలు, స్టాల్స్‌ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ వేడుకలకు అతిథులు, ప్రముఖులు, విద్యార్థులు హాజరవుతున్నందున అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై పోలీసు అధికారులకు పలు సూచలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు నాగరాజు, నాగబాబు, ఎఆర్ డిఎస్పీ ఇలియాజ్ భాషా, ఆర్ ఐలు, ఆర్ఎస్సైలు, సివిల్, ఎఆర్, ట్రాఫిక్ పోలీసులు, స్కాట్ విద్యార్ధులు పాల్గొన్నారు.



**తస్మాత్ జాగ్రత్త ఎమ్మిగనూరు మండల కేంద్రంలో ఖాళీ భూమి కనిపిస్తే చాలు కబ్జా రాయుళ్లు తమ చేతిల్లోకి లాగేసుకుంటున్నారు. వాటికి దొంగ పత్రాలు సృష్టించి, రిజిస్ట్రేషన్‌లను సైతం యాజమానులకు తెలియకుండా చేసేంత స్థాయికి ఎదిగిపోయారు. ఇదేంటని అసలు యాజమాని వచ్చి ప్రశ్నిస్తే దబాయించడం, బెదిరించడం అప్పటికి వినకపోతే వారిపై తప్పుడు కేసులు పెట్టడం వంటి కుట్రలకు, కుతంత్రాలకు పాల్పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో స్థల యాజమానులు ఏమి చేయాలో, ఎవరికి చెప్పుకోవాలో తెలియక లబోదిబోమంటున్నారు. దీనిపై ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపి కబ్జా రాయుళ్ల భరతం పట్టాలని ఆశతో అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఫలితం మాత్రం శూన్యం అంటున్నారు భూ యాజమాన్యులు.**

**ఎమ్మిగనూరు క్రైం, ప్రభాతవార్త :**

- ప్రభుత్వ భూముల కబ్జా.!
- రెచ్చిపోతున్న కబ్జా రాయుళ్లు
- దొంగ పత్రాలతో భూములు స్వాధీనం
- ఖాళీ స్థలాలు, ప్రభుత్వ భూములే టార్గెట్
- కబ్జా రాయుళ్లపై చర్యలు ఏవి..?

ఎమ్మిగనూరు మండల కేంద్రంలో నిత్యం ఎక్కడెక్కడ భూములున్నాయి.. ఖాళీ స్థలాలెక్కడున్నాయో ఉదయం లేచింది మొదలు ఊరంతా చక్కర్లు కొడుతూ చూడటం, ఈ భూమి ఎవరిది అంటూ ఆరా తీయడం, యాజమానిని పిలిచి భూమి అమ్ముతాడో, లేదో అడగటం, వినకపోతే రిజిస్ట్రేషన్ అధికారులతో కుమ్మక్కై అధికారులే విస్మయపోయేలా దొంగ డాక్యుమెంట్లను సృష్టించడం, చివరికి కంచెలని పాతేయడం వారికి రోజువారీ కార్యక్రమంలో భాగమై పోయిందని భాదితులు వాపోతున్నారు.

• వివరాలు 2లో




## మరో రెండునెలల్లో జగన్‌ను.. ఇంటికి పంపుదాం..!

- రాష్ట్రానికి జగన్ చేసిందేమీ లేదు
- చంద్రాబాబు సభను విజయవంతం చేద్దాం
- టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి



**పెద్దకడబూరు, జనవరి 25, ప్రభాతవార్త:** జగన్ నాలుగున్నరేళ్ళ పాలనలో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రానికి సిఎం జగన్ చేసిందేమీ లేదని మరో రెండునెలల్లో ఇంటికి పంపుదామని మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో టిడిపినేత రమాకాంత్‌రెడ్డి నివాసంలో జయహో బిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బిసి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పార్టీ బిసిలకోసం పుట్టిన పార్టీఅని స్వర్గీయ ఎన్‌టి రామారావు మండల వ్యవస్థను స్థాపించి అత్యధిక బిసి నాయకులను గ్రామస్థాయి నుండి చట్టసభలకు పంపారన్నారు. అలాగే చంద్రబాబు పాలనలో బిసిలకు చేసిన అభివృద్ధిని వివరించారు. జగన్ అధికారం చేపట్టిన తరువాత గ్రామాలను పట్టించు కోవడం లేదన్నారు. ప్రతిబిసి సోదరుడు బిసిలకు జరిగిన అన్యాయంపై ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ నాయకులు ఏకతాటిపై వచ్చి పార్టీ గెలుపుకు కృషిచేయాలన్నారు. ఈనెల 28న పత్తికొండలో జరిగే రా.. కదలిరా కార్యక్రమానికి చంద్రబాబు హాజరవుతారని ఈ కార్యక్రమానికి వేలాదిమంది పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్న కార్యకర్తలకు చంద్రబాబు పంపిన పార్టీ ఫ్లాగ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, సీనియర్ నాయకులు యేసేపు, దశరథరాముడు, వీరేష్‌గౌడ్, తలారి అంజి, ఎంజి నరసన్న, బొగ్గుల నరసన్న, గవిగట్టు నాగరాజు, నరసింహులు, భద్రి వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## నేడో రేపో వై.సి.పి.కి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయనున్న తోగూరు ఆర్థర్

**నందికొట్కూరు, జనవరి 24, ప్రభాతవార్త:** తన స్థానంలో మరో వ్యక్తిని ఇన్‌చార్జ్‌గా నియమించడంతో నేడో రేపో వై.సి.పి.కి అలాగే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయనున్న తోగూరు ఆర్థర్. గత కొంత కాలంగా ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్‌కు శాప్ చైర్మన్, నందికొట్కూరు నియోజకవర్గం సమన్వయ కర్త మధ్య వచ్చిన విబేధాలు తారాస్థాయికి చేరుకున్నాయి. గత ఎన్నికల్లో ఆర్థర్ భారీ మెజార్టీతో గెలుపొందారు, అనంతరం శాప్ చైర్మన్ నియోజకవర్గం సమన్వయకర్త బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఎమ్మెల్యే ఆర్థర్‌ల మధ్య తీవ్రస్థాయిలో విభేధాలు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా తీవ్రస్థాయికి చేరాయి. అధికార పక్షం ప్రతిపక్షం మధ్య ఢీకొనే పరిస్థితులు ఉంటాయి. అయితే అందకు భిన్నంగా అధికార పార్టీలోనే ఎమ్మెల్యే బైరెడ్డి సిద్దార్థరెడ్డిల మధ్య విభేదాలు తారస్థాయికి తాకాయి. అది అలా ఉంచితే ఎమ్మెల్యే ఆర్థర్ వైకాపాలో ఎన్ని అంతర్గత విభేదాలు ఉన్న ప్రభుత్వ పథకాలు అంధిస్తూ నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి చేసి రాష్ట్రంలోనే తనకంటు ఒక గుర్తింపు పొందారు. టికెట్టు విషయంలో అధిష్టానం చివరి వరకు నానుపుడు ధోరణి వహించడంతో అధి ఆగ్నికి ఆజ్యం పోసినట్లైయింది. తనకు నియోజకవర్గంపై ఎవరి ప్రేయం లేకుండా ఇస్తే పోటీ చేస్తానని స్టిక్కర్ ఎమ్మెల్యేగా ఉండలేనని ఆర్థర్ అధిష్టానానికి వివరించినట్లుగా తెలిసింది. ఆర్థర్‌కు టికెట్టు వద్దని భీష్మించిన బైరెడ్డి సిద్దార్థరెడ్డి చివరికి తన పంతం నెగ్గించుకొని కడపకు చెందిన డా.సుధీర్‌దారాను నందికొట్కూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా నియమించేలా అధిష్టానాన్ని ఒప్పించ కలిగారు. దీంతో ఎమ్మెల్యే రాజీనామా చేసి ప్రజలలోకి వెళ్ళి వివరించేందుకు సిద్దం ఖావడంతో నందికొట్కూరు రాజకీయాలలో ఎటువంటి సంచనాలకు నాంది పలుకుతుందో ఈ పరిణామాలు ఏపార్టీకి అనుకూలంగా మారుతుందో వేచి చూడాలి.



## పరిపాలన నిర్ధేశమే.. రాజ్యాంగం..!



- భారత రాజ్యాంగం స్వపరిపాలన ఆవిర్భవ దినం..
- భారతీయులందరూ గుర్తు పెట్టుకోవాల్సిన శుభదినం..
- అమర వీరుల త్యాగ ఫలాలను స్మరించుకునే రోజు..
- నేడు 75వ రిపబ్లిక్ డే..

**"భారతదేశం సార్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా రూపొంది నేటికి 75 ఏళ్లు నిండాయి.. రెండు శతాబ్దాల కాలం ఆంగ్లేయుల పాలనలో పరిపాలనా విధానం వారి రాజ్యాంగం ప్రకారం జరగగా, స్వాతంత్ర్యా నంతరం మన దేశాన్ని మనమే పరిపాలించుకునేందుకు రాజ్యాంగం తయారైంది.. మహానీయుల కృషి ఫలితంగా భారత రాజ్యాంగం 1950, జనవరి 26న అమలులోకి వచ్చింది.. ఆ రోజు నుంచి మనం ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర దినోత్సవ(రిపబ్లిక్‌డే) వేడుకలు జరుపుకుంటున్నాం.. శాంతి కాముకులు, స్వేచ్ఛాప్రియులైన భారతీయులందరినీ ప్రజా స్వామ్యంలో భాగస్వాములను చేసిన రాజ్యాంగ రూపకర్తలను స్మరించుకునేందుకు జిల్లా ప్రజలు, అధికార యంత్రాంగం ఏర్పాటు చేస్తున్నారు.. ఈ మేరకు శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నారు"..**

2లో

**కోసిగి, జనవరి 25, ప్రభాతవార్త** ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుంచి భారతదేశం విముక్తమై స్వతంత్ర దేశమైంది.. బ్రిటిష్ పార్లమెంట్ ఆమోదించిన 1947 భారత స్వాతంత్రం చట్టం కింద రాజ్యాంగ అధినేతగా 6వ జార్జి ప్రభువు, ఎర్ల్ మౌంట్‌బాటన్ గవర్నర్ జనరల్‌గా మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది. మన దేశానికి స్వతంత్రంగా రాజ్యాంగం ఆనాటికి లేనందున 1935 భారత ప్రభుత్వ చట్టం ఆధారంగా పాలన కొనసాగింది. దేశ రాజ్యాంగాన్ని రూపొందించేందుకు 1947 ఆగస్టు 28న రాజ్యాంగ నిర్మాణ కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీ అధ్యక్షులుగా బాబాసాహెబ్ అంబేద్కర్ బాధ్యతలు చేపట్టారు. దీంతో అంబేద్కర్ అన్ని దేశాలలోని రాజ్య పరిపాలనలను గురించి క్షుణ్ణంగా పరిశీలించి మన దేశ రాజ్యాంగ ముసాయిదను రాజ్యాంగ సభకు అంటే తాత్కాలిక పార్లమెంట్‌కు సమర్పించారు.. దీనిని దాదాపు రెండేళ్ల పాటు 308 మంది సభ్యులు విపులంగా చర్చించి, దానికి అనుగుణంగా సవరణలు చేసి భారత రాజ్యాంగాన్ని తయారు చేసారు. దానిని ఇంగ్లీషు, హిందీ భాషలలో చేతిరాతతో తయారు చేసి 1950 జనవరి 24న అందరు పెద్దలు సంతకాలు చేసి ఖరారు చేసారు. అలా తయారైన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజే "భారత గణతంత్ర" దినం (రిపబ్లిక్ డే) 1950 జనవరి 26.. చారిత్రాత్మకంగా ఈ రోజుకు ఉన్న ప్రాముఖ్యం దృష్ట్యా జనవరి 26వ తేది..

## ఫించన్ ఇప్పిస్తామని మైనార్టీ యువతిపై.. అత్యాచారం..!

- కేసు తీసుకోకుండా తప్పురుద్దం తగదు
- సిగ్గులేని మీ బతుకులు ఒక బతుకేనా...
- మీడియా ముందు కన్నీరుపెట్టుకున్న బాధితురాలు
- మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ

2లో



**నంద్యాల, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధిః** శ్రీశైలం నియోజకవర్గంలో మైనార్టీ యువతీకి గడప గడపలో ఫించన్ ఇప్పిస్తాని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అనుచరులు రేప్ చేసిన సంఘటన వెలుగు లోకి వచ్చింది. మీడియా ముందు తనపై జరిగిన రేప్ రోధిస్తు కంట కన్నీరు పెట్టుకున్న హృదయవిదారకంగా సంఘటన కలిచివేసింది. నంద్యాలలోని భూమా అఖీల ప్రియ సమక్షంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమక్షంలో శిల్పాపై నిప్పులు చేరిగారు. ఈసంద ర్భంగా భూమా అఖీల ప్రియ ఘాటు వ్యాఖ్యాలు చేశారు. గడప గడపలో భర్త మృతి చెందిన మైనార్టీ యువతీకి ఫించన్ ఇప్పిస్తామని శిల్పా చక్రపాణి వద్ద పనిచేస్తున్న శ్రీను మరో ఇద్దరు రేప్ చేసి కేసు పెట్టడానికి వెళ్లితే అపనిందలు వేయడం సిగ్గుగా లేదని ప్రశ్నించారు. అనుచరులను వెనుకేసు కోస్తున్న మీవి ఏమి బ్రతుకులు, మీ బ్రతుకులు చేడా అని సంచలన వ్యాఖ్యాలు చేశారు. డ్రైవర్, అనుచరులు ఇలాంటి పనులు చేస్తుంటే గాడిదలు కాస్తునా న్రా అని ఏద్దేవా చేశారు. గడప గడపకు దేనికి తిరుగుతున్నారు. ఇలాంటి వికృతమైన పనులు చేయడానికా అని ప్రశ్నించారు. అడపిల్లలను ఇలా చేస్తుంటే మీకు మర్యాద ఇవ్వాలా మీ ఇళ్ళలో అడపిల్లలు లేరా, మీకు కూతుళ్లు లేరా, మీరు రాజకీయ నాయకులా మీకా ప్రజలు ఓట్లువేసి గెలిపిస్తున్నది ఇప్పటికైనా కళ్లుతెరవాలన్నారు. అడపిల్లను ఇలా చేసిన వారిని చంపి పోగులుపెట్టకుండా సిగ్గులేకుండా బాధితులను

## హమ్మయ్య అంబాభవాని రథం ముందుకు కదిలింది..

- భక్తుల నీరాజనాల మధ్య అంబాభవాని రథోత్సవం..



**అర్లబండ(కోసిగి), జనవరి 17, ప్రభాతవార్త :** ఎట్టికేలకు అంబాభవాని రథం ముందుకు సాగింది.. గత వారం రోజులుగా సాంప్రదాయ పద్దతుల నేపథ్యంలో పీఠాధిపతి మధ్య గ్రామ మేటీలైన గౌళ్ల కుటుంబాల మధ్య కొనసాగిన వివాదం ముగిసి పోవడంతో గురువారం సాయంత్రం అంబాభవాని రథోత్సం భక్తుల నీరాజనాల మధ్య ఘనంగా జరిగింది.. ఈ సారి రథోత్సం ఎలా జరుగుతుందోనని అమ్మవారి భక్తులు ఆందోళన చెందారు.. కాగా పోలీసులు తీసుకున్న చొరవతో ఈ వివాదం ముగిసి ప్రశాంత వాతవరణంలో రథోత్సం సాగింది.. దీంతో ఉదయం నుండే మఠం పీఠాధిపతి శ్రీ మఠిస్వామి తాత అమ్మ వారికి క్షీరాభిషేకం, జలాభిషేకం చేసి ఆకుపూజ, నైవేద్యంతో అర్చన నిర్వహించి భక్తులకు అన్న దానం చేసారు. సాయంత్రం

2లో
























# కన్ను పడిందా..ఖాళీ స్థలం గోవిందా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎమ్మిగనూరు పట్టణంలోని పేదల కోసం ఇచ్చిన ప్రభుత్వ భూములను సైతం కబ్జా రాయుళ్లు వదలటం లేదంటే ఏ స్థాయిలో కబ్జాలకు పాల్పడుతున్నారో కబ్జాకు గురైన స్థలాలే ఇందుకు సాక్ష్యం. ఇలా గతంలో ఎమ్మిగనూరు మండలంలో పనిచేసిన అధికారుల సహకారంతో పేదల పట్టాలు ఒకరో పేరు నుంచి మరోకరి పేరుపై పట్టాలు మార్పిడి చేస్తూ కబ్జా రాయుళ్లు తమ జేబులు నింపుకొవడమే కాక.. అధికారుల జేబులు నింపి దొంగ పత్రాలు సృష్టించడంలో దిట్ట అని పేద ప్రజలు తమ గోడును విన్నవించుకుంటున్నారు. ఇటీవల ఒక సామాజిక వర్గానికి చెందిన భూమిని కబ్జా రాయుళ్లు వారికి తెలియకుండానే భూమి కబ్జా చెయ్యడం జరిగింది. సామాజిక వర్గానికి చెందిన సభ్యులు ఈ భూమిని విక్రయించేందుకు ప్రయత్నాలు చెయ్యడం మొదలు పెట్టారు. అయితే ఇంతలో ఒక వ్యక్తి వచ్చి ఈ భూమి నాది అని దొంగ పత్రాలు చూపించడంతో ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇదేమిటని సదరు యాజమాని ప్రశ్నించగా వాళ్లను బెదిరించి ఆ భూమి తమదే అని వాదించారు. అవసరమైతే దీనిపై న్యాయపరంగా కోర్టులో చూసుకుందామన్నారు. అదే విధంగా ఇలా కొంతమంది రాజకీయ చోటా నాయకులు ఖాళీ స్థలాలను కబ్జా చేసి వాటి చుట్టూ కంచెను సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ విధంగా ఇన్ని అరాచకాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం తమ కేంపట్టనట్లు వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో మండల కేంద్రంలో భూమి అమ్మాలన్నా..కొనాలన్నా..జనం బెంబేలెత్తి పోతున్నారు. ఎప్పుడు ఎవరి భూమి కబ్జా రాయుళ్ల చేతుల్లోకి వెళ్లి పోతుందో అని భూ యాజమానులు నిత్యం భయాందోళనకు గురవుతున్నారు. లక్షలాధి రూపాయలు వెచ్చించి కొన్న భూమిని కొందరు అప్పనంగా భూమిని లాగేసుకోవడం, బెదిరింపులకు పాల్పడటం వంటివి జరుగుతుంటే స్థానిక ప్రజా ప్రతినిధులు సైతం ఏమి చర్యలు తీసుకోకపోవడం, తమకేం పట్టనట్లు, అంటి అంటనట్లుండటంతో వారి ప్రవర్తన పట్ల ప్రజలు విసుగు చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కబ్జా రాయుళ్ల కోరల నుండి బాధితుల భూములను కాపాడాలని, కబ్జాకు గురైన భూములపై సమగ్ర విచారణ జరిపించి యాజమానులకు న్యాయం చేస్తారనే ఆశతో ఎదురుచూస్తున్నారు. కొంత మంది భూ యాజమానులు విసుగు చెంది నేరుగా జిల్లా అధికారులకు తమ గోడును విన్నవిస్తున్నారు. ఇలాంటి భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

**- చర్యలు తీసుకుంటాం..**

**గోపాల్ కృష్ణ టౌన్‌ప్లానింగ్ అధికారి**

ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవు. ప్రభుత్వ స్థలాలను కబ్జాకు గురికాకుండా వెంటనే ఆ స్థలంలో బోర్డ్ పాతిస్తామని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ, ఎవరు ఒత్తిడి తెచ్చినా ప్రభుత్వ స్థలాలను కబ్జా కోరుల పాలుకాకుండా కాపాడుతానని తెలిపారు. నిబంధనలను అతిక్రమించి ప్రభుత్వ భూములను ఆక్రమించి విచ్చలవిడిగా నిర్మాణాలు చేపడితే వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటాం. మునిసిపాలిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలైన మరుగు దోడ్లు, గ్రామ కంఠం భూములను కబ్జా చేసినట్లు మాకు ఫీర్యాదులు రావడం జరిగింది. త్వరలో వాటిని పూర్తి స్థాయిలో పరిశిలించి ప్రభుత్వ భూములను కబ్జా దారుల నుంచి స్వాధీనం చేసుకొని కబ్జా చేసిన వ్యక్తులు ఎవరైనా సరే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం.



# పరిపాలన నిర్దేశమే.. రాజ్యాంగం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** గణతంత్ర దినంగా ఎంపిక చేసారు. భారత స్వాతంత్ర్యం పోరాటానికి నాయకత్వం వహించిన భారత జాతీయ కాంగ్రెస్ 1930లోనే పూర్ణ రాజ్య కోసం ప్రకటన చేసి ప్రతి సంవత్సరం జనవరి 26ను పూర్ణ స్వతంత్ర జయంతి దినోత్సవాన్ని జరపాలని జాతికి పిలుపునిచ్చిది. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ మంతటా వాడ వాడలా ప్రజలు జాతీయ పతాకాన్ని ఎగుర వేసి సంబరాలు జరుపుకొంటారు. కోవిడ్ వైరస్ కారణంగా సంబరాలు జరుపుకునే అవకాశం లేకుండా అధికారులు ప్రభుత్వ కార్యాలయాల ముందు కేవలం జాతీయ జెండాను ఎగరవేయనున్నారు..

స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణానికి రాజ్యాంగ సభకు పట్టిన కాలం 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు. ఈ రాజ్యాంగ సభ 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశమైంది..ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాయటానికే పట్టింది.. భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26న సభలో ఆమోదించారు. 1950 జనవరి 24న సభ్యులు ఈ ప్రతిపై సంతకాలు పెట్టారు. మొత్తం 284 మంది సభ్యులు సంతకాలు చేసారు.. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిది. ఈ రోజున రాజ్యాంగ సభ రద్దయి, భారత్ తాత్కాలిక పార్లమెంట్‌గా మారింది. మనకు స్వాత ంత్ర్యం వచ్చినా పాలన లేకపోవడంతో మనమే పాలన కొనసాగించే విధంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ నేతృత్వంలో స్వయం పరిపాలన సౌలభ్యం కోసం రాజ్యాంగాన్ని తయారు చేయడం జరిగింది..దీంతో మన రాజ్యాంగం జనవరి 26వ తేది ఉదయం 10:18 గంటలకు అమలులోకి వచ్చింది. 1952లో జరిగిన మొదటి సాధారణ ఎన్నికల తరువాత కొత్త పార్లమెంట్ ఏర్పడే వరకు ఈ తాత్కాలిక పార్లమెంట్ ఉనికిలో ఉంది..ఇదే ప్రస్తుతం మనం జరుపుకుంటున్న 75వ రిపబ్లిక్ డే వేడుకలు..

**జాతీయ పతాకం:** జాతీయ జెండా.. జాతిగౌరవానికి ప్రతీకఉ దీని గురించి ప్రతి భారతీయుడికి తెలిసి ఉండాలి.. జాతీ గౌరవాన్ని నిలబెట్టడం ప్రతి ఒక్కరి విధి.. జాతీయ ముద్ర మూడు సింహాలు.. జాతియ పతాకం, త్రివర్ణ పతాకం.. ప్రతీ భారతీయుడు తన వ్యక్తిగత అభిప్రాయాలకు అతీతంగా పతాకాన్ని గౌరవించాల్సిందే.. మన జాతి గౌరవాన్ని నిలబెట్టేది, ఇనుమడింప చేసేదే మన జాతీయ జెండా..

త్రివర్ణ పతాకంలో కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులు మూడు సమాంతర అడ్డ పట్టీలుగా ఉంటాయి.. కాషాయం త్యాగనిరతికి, తెలుపు శాంతితత్వానికి, ఆకుపచ్చ సస్యశ్యామలానికి చిహ్నాలు..

# హమ్మయ్య అంబాభవాని రథం ముందుకు కదిలింది..

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రజలు, భక్తులు, జయ జయ ధ్వనులు పలుకుతుండగా వెండికొండ దిగువ ప్రాంతంలో ఉన్న తేరు మైదానంలో రథోత్సవం కొనసాగింది. ఈ సందర్భంగా కోసిగి ప్రజలే కాక, కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని భక్తి శ్రద్దలతో కొలిచారు. ఈ సందర్భంగా మఠం పీఠాధిపతి మఠస్వామి తాత వచ్చిన భక్తులను అక్షింతలతో దీవించి ఆశీస్సులిచ్చారు.. ముందుగా అంబాభవానికి సంబందించి గ్రామ మేటీలైన గౌళ్ల కుటుంబాల నుండి పూర్ణకుంభం, కలశం తీసుకుని రావడంతో ఉత్సవం సాంప్రదాయ బద్దంగా ప్రశాంతంగా కొనసాగింది.. ఈ రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సిఐ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ఐలు సతీష్‌కుమార్, నరేంద్రకుమార్‌రెడ్డిలు పోలీసు బందోబస్తును నిర్వహించారు.

# మహిళల పక్షపాతి సి.యం.జగనన్న

**నందికొట్కూరుజనవరి 25ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళా సాధికారత స్వాలంభనకు సువర్ణ కాంతులు నింపేందుకు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు దేశంలో ఎక్కడ లేని విధంగా వై.యస్.ఆర్.ఆసరా అని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని ఏ.బి.యం.ఆలెం నందు మెప్మా ఆధ్వర్యంలో వై.యస్.ఆర్.ఆసరా నాలుగవ విడత సంభరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ పాల్గోని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు వై.యస్.ఆర్.ఆసరా ద్వారా నాలుగు విడత రూ.4,40,43 కోట్లు అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. సి.యం.ఇచ్చినమాట నిలబెట్టుకున్నారని, ఇంటింటికి నవరత్నాలు రాజకీయాలకు అతీతంగా అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అనంతరం మహిళలు ముఖ్యమంత్రి చిత్రపటానికి ఆలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కిషోర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రశాంతి, మెప్మా టి.యమ్.సి.శాంతకుమారి, కౌన్సిలర్లు కాటేపోగు చిన్నరాజు, బి.రామక్రిష్ణ, చెరుకు సురేష్, లాలుప్రసాద్, సి.ఓ.అర్చన,వినయ్, వైకాపా జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైంది

**- ఓటుహక్కు సద్వినియోగం చేసుకొని మంచి నాయకుడిని ఎన్నుకోండి**

**-జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్**

**నంద్యాల, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధిః** ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని సమర్థవంతమైన నాయకునిడిని ఎన్నుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటినరీహాల్‌లో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు జిల్లా కలెక్టరుతో పాటు జేసీ టి రాహుల్‌కమార్‌రెడ్డి, డిఆర్వో పుల్లయ్యలు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైందని ఓటు హక్కును ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకొని సమర్థవంతమైన నాయకుడిని ఎంపిక చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఈసారి ఎన్నికల్లో 84 శాతం ఓట్లు పోల్ అయ్యే లక్ష్యాన్ని కలెక్టరు నిర్దేశించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఓటు ప్రక్రియకు జిల్లా యంత్రాంగం అన్ని పటిష్ట చర్యలు తీసుకుంటుందని కలెక్టరు వివరించారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశమైన మనదేశంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతిసంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. గత ఆరునెలల నుండి స్పష్టమైన పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు కృషిచేశామన్నారు. ముఖ్యంగా ఒక మంచి ప్రజాప్రతినిధిని ఎన్నుకునే బాధ్యత ఓటుహక్కుద్వారానే సాధ్యమవుతాయన్నారు. జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఓటు అనేది భవిష్యత్తును నిర్ణయిస్తుందని ఓటు హక్కు ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2019 ఎన్నికల్లో జిల్లాలో 82శాతం ఓటింగ్ జరిగితే నంద్యాల పట్టణంలో కేవలం 69 శాతం మాత్రమే జరిగిందన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఓటుహక్కును వినియోగించుకునేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని తల్లిదండ్రులు, బంధువులను ప్రోత్సహించి ప్రతిఒక్కరు ఓటుహక్కును సద్వినియోగం చేసుకునేలా ప్రయత్నించాలన్నారు. అనంతరం ఓటుహక్కును వినియోగించుకుంటున్న 101 సంవత్సరాల సీనియర్ సిటిజన్ సుబ్బన్నను జిల్లా కలెక్టరు శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. కొత్తగా నమోదైన యువ ఓటర్లకు, వికలాంగత్వ ఓటర్‌కు ఎపిక్ కార్డులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఈఆర్ఓ అనురాధ, నియోజకవర్గ స్పెషల్ అధికారులు, కమిటీల నోడల్ అధికారులు, డిఈఓ సుధాకర్‌రెడ్డి, కళాశాల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.




# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్.అంబేద్కర్ - పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

**వెల్దుర్తి, జనవరి25, ప్రభాతవార్త :** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్.బాబా సాహెబ్ అంబేద్కర్ అని పత్తికొండ నియోజకవకర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండలంలోని సూదేపల్లి గ్రామంలో దాతల సహకారంతో నూతనంగా ఏర్పాటుచేసిన డాక్టర్.భీమ్‌రామ్ అంబేద్కర్ విగ్రహాన్ని గురువారం ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఎమ్మెల్యే గ్రామంలోకి చేరుకోగానే గ్రామ వైకాపా నాయకులు రామిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి,గ్రామసర్పంచ్ బి.బాలక్రిష్ణ,దళిత సంఘాల నాయకులు పూలు,మేళతాళాలు,బాణసంచాతో ఘనస్వాగతం పలికారు.ఎమ్మెల్యే శ్రీదేవి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించాక గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.ప్రజలకు ఆమె అభివాదం చేస్తూ పలకరిస్తూ సభాస్థలి వద్దకు చేరుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ అన్నివర్గాల ప్రజలకు సంక్షేమపథకాలు అందిస్తూ అందరి మన్ననలు పొందారన్నారు.విజయవాడలో ఇటీవల కోట్లాది రుపాయల ఖర్చుతో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన విషయాన్ని గుర్తుచేశారు.గ్రామంలో పెరాలసిస్‌తో ఇబ్బంది పడుతున్న ఎంపిటిసి పెద్దరంగస్వామి,రోడ్డుప్రమాదంలో గాయపడ్డ గొల్ల మద్దినేశ్వరయ్య ఇంటికి ఎమ్మెల్యే శ్రీదేవి చేరుకొని వారిని పలకరించి వారి బాగోగులు తెలుసుకొని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి,ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి,గ్రామ వైకాపా నాయకులు రామిరెడ్డి,వెంకటేశ్వరరెడ్డి,నాయకులు అల్లుగుండు,శ్రీరాంరెడ్డి,రామళ్లకోట మాధవస్వామి,నర్సాపురం క్రిష్ణారెడ్డి,గోవర్ధనగిరి జయరాముడు,చెర్లకొత్తూరు సీతారామయ్య,అంబేద్కర్ ఆవిష్కరణ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

**ఆదోనిలీగల్, జనవరి25, ప్రభాతవార్త:** మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు వలే పదోన్నతులు, బదిలీలు ఉండవా, మున్సిపల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కారం చేసి పదోన్నతులు, బదిలీలు కల్పించాలని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జి.వీరచంద్రయాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయులు పదోన్నతులు, బదిలీలకు నోచుకోవడం లేదన్నారు. ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని వాపోయారు. మున్సిపల్ ఉపాధ్యాఉలు ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కారం చేసి, మున్సిపల్ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్, అర్బన్ విద్యాధికారి, డిప్యూటీ డీఈఓ పదోన్నతులు కల్పించాలన్నారు. అలాగే మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులకు జీపీఎఫ్ సౌకర్యం ప్రారంభించాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు సంబంధించి 84 జీవో వచ్చి స్కూల్ ఎడ్యుకేషన్‌లోకి వచ్చిన నాటి నుంచి మున్సిపల్ ఉపాధ్యాయ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉందన్నారు. వెంటనే మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కారం చేసి పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



# పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

**చాగలమర్రి, జనవరి25, ప్రభాతవార్త:** పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల పెన్షనర్ల సంఘం అధ్య క్షులు పోలిశెట్టి,గౌరవాధ్యక్షులు కృష్ణమూర్తిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద వారు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర పెన్షనర్ల సంఘం పిలుపు మేరకు నిరసన చేపట్టామన్నారు.11వ పీఆర్సీలో 2022 నుండి తగ్గించిన అదనపు క్వాంటమ్‌ను గతంలో మాదిరిగా పునరుద్ధరించాలని,పెండింగ్‌లో ఉన్న డీఆర్ బకాయిలను,11వ పీఆర్సీ అరియర్స్‌ను వెంటనే చెల్లించాలన్నారు.హెల్త్‌కార్డుల ద్వారా అన్ని వ్యాధులకు గుర్తింపు పొందిన వైద్యశాలల్లో వైద్యం అందించాలని,మెడికల్ రీఎంబర్స్‌మెంట్ పరిధిని రూ.2 లక్షల నుండి రూ.5లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు.అనంతరం తహసీల్దార్ సుభద్రమ్మకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి,కోశాధికారి రంగయ్య,సభ్యులు అన్న సత్యనారాయణ,జబ్బార్,సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన ఆర్ఆర్‌లేబర్ కాలనీ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు








**ఆదోనిటౌన్, జనవరి25, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ఆర్ఆర్ లేబర్ కాలనీలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మహేష్ , వైష్ణవి, హర్షిత ఎన్ఎంఎంఎస్(నేషనల్ మీన్స్ మెరిట్ కం స్కాలర్‌షిప్)కు ఎంపికైనట్లు హెచ్ఎం రమేష్‌నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ఎంఎంఎస్‌లో మంచి ప్రతిభ చూపారన్నారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు. బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గురురాజ, ప్రియాంక, అయ్యరాజు, శ్రీరాములు పాల్గొన్నారు.

**- ఎన్ఎంఎంఎస్‌లో ప్రతిభ చాటిన నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు**

ఆదోని పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఐదుగురు విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో ప్రతిభ చాటారని హెచ్ఎం హాలీంసిద్ధిఖీ తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ప్రతిభా పరీక్షల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. చదువుతోను ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటన్న, ప్రసాద్, శ్యామల, శకుంతల, అపర్ణ, రాధ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ ఆసరాతో పేద కుటుంబాల్లో వెలుగు

**ఆళ్లగడ్డ, జనవరి 25, ప్రభాతవార్తః** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పొదుపు మహిళలకు విడుదల చేసిన వైయస్ఆర్ ఆసరాతో పేద కుటుంబాల్లో వెలుగు నిండిందని మెప్మా సిఎంఎం శోభా తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని దొమ్మర కాలనీ, సచివాలయం, పడకండ్ల సచివాలయ పరిధిలోని స్వయం సహాయ సంఘాలకు వైయస్ఆర్ ఆసరా నాల్గవ విడత సంబరాలు కౌన్సిలర్ల అధ క్షతన నిర్వహించారు. ఈసందర్భంగా మెప్మా సిఎంఎం శోభా మాట్లాడుతూ వైయస్ఆర్ ఆసరా ద్వారా జీవనోపాధుల పెంపుకొరకు మెప్మా సంస్థ ద్వారా అనేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం పడకండ్ల సచివాలయం కౌన్సిలర్ వెంకటసుబ్బమ్మ, శ్రీలక్ష్మీనరసింహ పట్టణ మహిళా సమాఖ్య ప్రసిడెంట్ బద్రినాగేశ్వరమ్మ, వైసీపీ నాయకులు బద్రి సుధాకర్‌రెడ్డి, బద్రి భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్ వరలక్ష్మిలు మాట్లాడుతూ మహిళల రక్షణ కొరకు ఒకసోదరుడిగా అనేక చట్టాలు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే సాధ్యమని వారు తెలిపారు. అనంతరం వైయస్ఆర్ నాల్గవ విడత ద్వారా దొమ్మర కాలనీ సచివాలయ పరిధిలోని 133 సంఘాలకు 93.30 లక్షలు, పడకండ్ల సచివాలయ పరిధిలోని 91 సంఘాలకు రూ.77.44 లక్షలు చెక్‌ను విడుదల చేశారు.ఈకార్యక్రమంలో సిఓలు వెంకటసుబ్బయ్య,చంద్ర, విద్యాసాగర్, సమాఖ్య అర్పీలు, ఓబిలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.



# జయహో బిసిని విజయవంతం చేసుకుందాం - తెలుగు తమ్ముళ్లు

**ఆత్మకూరు జనవరి25,ప్రభాతవార్త:** ఈనెల 30వతేదిన మండల పరిధిలోని అమలాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరగబోయో జయహోబిసి కార్యక్రమాని విజయవంతం చేసుకునేందుకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అధిక సంఖ్యలో తరలి రావాలని జయహో బిసి కమిటి సభ్యులు తెలిపారు. గురువారం మండల పరిధిలోని కరివేన గ్రామంలో పలు కుల సంఘాలను, ప్రజా సంఘాలను ఆహ్వానించారు. ఈ కమిటిలో అధ్యక్షునిగా మాజీ సర్పంచ్ రవీంద్రబాబు, దగ్గుపాటి శ్రీనివాసులు, శ్రీపతిరావుపేట నాగార్జున, వెంకటాపురం ఈశ్వర్, వడ్లరామాపురం లింగస్వామి, సిద్దాపురం ఎస్తేరు, సిద్ధపల్లి మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, తెలుగు యువత విభాగం మండల అధ్యక్షులు శ్రీకాంత్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామనర్సయ్య, కరివేన శేషన్న, కురుకుంద వేణుగోపాల్ ఆచారి, అర్‌ఎంపి వైద్యులు మద్దిలేటితో పాటు పలువురు కమిటి సభ్యులుగా ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమాని పెద్దఎత్తున్న ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీతోనే బిసిలకు పెద్దపీత వేయడం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సాధ్యమవుతుందని వివరించారు. నియోజకవర్గస్థాయిలో జరిగే కార్యక్రమానికి బిసిలు పెద్ద ఎత్తున్న హాజరై విజయవంతం చేసేందుకు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కరివేన గ్రామ నాయకులు చాకలి రమణ, కురువ బాలు, వడ్డే బాలుడు, గొల్ల దరగయ్య, సాలే నాగరాజు, బోయ నరసింహ, బ్రహ్మయ్య, తదితరులు పాల్గోన్నారు.



# ఆద్యాత్మిక గురువు శ్రీ పక్కిరప్పతాత శివైక్యం

**కోడుమూరు, జనవరి 25, ప్రభాతవార్త ః** స్థానిక శ్రీ వల్లెలాంబదేవి సన్నిధిలో ఆశ్రమ వాసం చేసుకున్న ఆద్యాత్మిక గురువు శ్రీ పక్కిరప్పతాత (86) గత రాత్రి శివైక్యం చెందారు. ఈ తాత స్వంత ఊరు ఆలూరు తాలుకా ఆస్పరి మండలం మొలగవెల్లి గ్రామానికి చెందిన కురువ సామాజిక వర్గానికి చెందిన వారు. 12 ఏళ్ల నుంచే శ్రీ పక్కిరప్ప తాత ఆద్యాత్మిక బోధనలు, దేవునిపై భక్తి పెంచుకొని గురుబోదునిగా పిలువబడుతూ వచ్చారు. ఆ తరువాత కాలం నుంచి ఆ స్వామి ఎల్లప్ప తాత దగ్గర గురుబోద తీసుకొని అప్పటి నుంచి ప్రజలకు భక్తి మార్గాలను వివరిస్తూ జిల్లాలో ఆయా ప్రాంతాలను సంచిరిస్తూ వచ్చారు. ఈ సంచారంలోనే శ్రీ పక్కిరప్పతాత కోడుమూరుకు గత రెండు దశాబ్ద కాలం నుంచి వచ్చి ఇక్కడే భక్తులకు భక్తి ప్రవచనాలను బోదిస్తూ వచ్చారు. పట్టణంలో వెలసిన శ్రీ వల్లెలాంబదేవి సన్నిధిలో ఉంటూ ఇక్కడి ప్రజలకు దేవుని సృత్తులు బోదిస్తూ కాలం గడుపుతూ వచ్చారు. ఈ స్వామి బోదనలకు ఇక్కడి ప్రజలకు ఎంతో ఆద్యాత్మిక గురువుగా మారారు. ప్రతి రోజు ఈ ఆలయంకు వచ్చే భక్తులకు భక్తి మార్గాల ను చెప్పే తాత ఇక మనకు లేరన్న సమాచారం గురువారం ఉదయం తెలియగానే పట్టణ ప్రజలంతా భారీగా తరలి వచ్చి స్వామి బౌతికాయాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. అనతి కాలంలోనే ఇటు ప్రజ లకు అటు రాజకీయ పార్టీల ప్రముఖులకు కూడా ఎంతో తత్వవేత్తగా మారారు. పక్కిరప్ప తాత ఇటీవల తీవ్ర ఆనారోగ్య కారణాలతో కానరాని లోకాలకు వెళ్లిపోవడంతో ఆయా రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు ఇక్కడికి వచ్చి స్వామి బౌతకాయాంకు దగ్గర శ్రద్ధాంజలి ఘటించారు. టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి,తో పాటు ఆదోని ఎమ్మెల్యే శాయిప్రసాద్‌రెడ్డి,మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి,కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డిలు ఇక్కడకు వచ్చి స్వామిని చివర సారి చూసి భక్తి బావాన్ని చాటుకున్నారు. అనంతరం శ్రీ వల్లెలాంబ ఆలయం కమిటి చైర్మన్ బరుసు రఘునాథ్‌రెడ్డి, ఆలయ కమిటీ వారితో శ్రీ పక్కిరప్పతాత సమాధి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలను పట్టణ ప్రజలంతా ఇక్కడి వచ్చి శ్రీ స్వామి అంతిమ దర్శన భాగ్యాన్ని విక్షీంచారు.సమాధి కార్యక్రమానికి తిలకించారు.



# బీసీలే టిడిపి పార్టీకి వెన్నముక

**నంద్యాల విద్య, జనవరి 25, ప్రభాతవార్తః** రాష్ట్రంలో ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో వైసీపీ పార్టీ అరాచక పాలనకు స్వస్తి పలకాలంటే బీసీలంతా ఐక్యమత్యంతో పోరాటం చేయాల్సిన అవసరం ఉందని తెలుగు దేశం పార్టీకి బీసీలే వెన్నముక అని నంద్యాల టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం నంద్యాల్లో జయహో బీసీ సభను నియోజకవర్గ ఇంచార్జీ ఎన్ఎండి ఫరూక్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర టిడిపి కార్యదర్శులు ఎవిఆర్ ప్రసాద్, జిల్లెల శ్రీరాములు, రాష్ట్ర నూర్‌బాషా సంఘం ప్రసిడెంట్ డా.బాబన్, హైకోర్టు న్యాయవాది గోగినేని నరసింహారావు, రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి గోవిందనాయుడు, రాష్ట్ర వాల్మీకి ప్రసిడెంట్ బోయ రామకృష్ణ, కొమ్మా హరి, కౌన్సిలర్ జైనాబి గౌరియాదవ్, పార్లమెంటు కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, జనసేన నాయకులు విశ్వనాథ్‌తో పాటు పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు బీసీల ఆత్మగౌరవం కోసం అనాడు టిడిపి పార్టీని స్థాపించారన్నారు. బీసీలు పార్టీకి వెన్నముక అని అనాడు ఎన్టీఆర్ కొనియాడారన్నారు. మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న సమయంలో బీసీలకు ఎనో పథకాలు అమలుచేసిన ఘనత ఆయనదే అన్నారు. ఈనాలుగున్నర సంవత్సరాల కాలంలో జగన్‌రెడ్డి పేద ప్రజలపై పెనుభారం మోపాడని ఆర్టీసి చార్జీలు పెంచారు. గ్యాస్ రేట్లు, నిత్యావసర సరుకుల ధరలు పెంచారు. సామాన్యుడు బ్రతకలేని పరిస్థితి తీసుకువచ్చారన్నారు. ఈసైకో ప్రభుత్వాన్ని బంగాళఖాతంలో కలపాలంటే రాబోయే రోజుల్లో ఎన్నికల్లో బీసీలంతా ఐక్యమత్యంతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నంద్యాల, కర్నూలు జిల్లాల్లో 14 అసెంబ్లీ నియోజకవర్గాలు 2 పార్లమెంటు స్థానాలు కూడ టిడిపి పార్టీ కైవసం చేసుకునేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. నంద్యాల, శ్రీశైలం ఎమ్మెల్యేలు అయిన శిల్పా సోదరులు చేస్తున్న అరాచకాలు ప్రజలు గమనిస్తున్నారని అవినీతికి అడ్డాగా మారిపోయిన నంద్యాలను కాపాడుకోవాలంటే బీసీలంతా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాయలసీమ నిజదర్శన దీక్షకు తరలిరండి

**బండిఆత్మకూరు, జనవరి 25, ప్రభాతవార్తః** ఈనెల 27న నంద్యాల పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట రాయలసీమ నిజదర్శన దీక్షకు జిల్లావ్యాప్తంగా రైతులు తరలివచ్చి దీక్షను విజయవంతం చేయాలని రాయలసీమ సాగునీటి సమితి నంద్యాల జిల్లా కన్వీనరు లాయర్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బండిఆత్మకూరు మండలంలోని రాయలసీమ సాగునీటి సమస్యలను పరిష్కరించాలని రైతులు తహశీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రజల అకాంక్ష సిద్దేశ్వరం అలుగు నిర్మించాలని, గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మించాలని, పెండింగ్ ప్రాజెక్టులు సత్వరమే పూర్తిచేయాలన్నారు. ఏపీ విభజన చట్టం అనుమతించిన తెలుగుగంగ, గాలేరు,నగరి హంద్రీనీవా అత్యంత ప్రాధాన్యతతో పూర్తిచేయాలన్నారు. విద్యుత్పుత్తి తాగునీటికి రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రాయలసీమ వాసులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. 2016 సిద్దేశ్వర అలుగు ప్రజాశంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న రాయలసీమ ఉద్యమకారుల రైతున్నలపై పెట్టిన అక్రమ కేసులు తొలగించాలన్నారు. జాతీయస్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం రాయలసీమలో ఏర్పాటు చేయాలన్నారు. దేశంలో ప్రఖ్యాతిగాంచిన నంద్యాల వ్యవసాయ పరిశోధన కేంద్రంలో నంద్యాల జిల్లా కలెక్టరేట్‌ను తక్షణమే తరలించి పరిశోధన కేంద్రాన్ని పరిరక్షించాలన్నారు. రాయలసీమ ప్రాంత సమగ్ర అభివృద్ధికై సాగునీటి ప్రాజెక్టులు చేపట్టి రాయలసీమను కరువు నుండి కాపాడాలని వారు కోరారు. ఈసమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు.ఈకార్యక్రమంలో జిసి నారాయణ, ఓబుల్‌రెడ్డి, యలగల పెద్ద గుర్రప్పలు పాల్గొన్నారు.




# వైఎస్ షర్మిల పర్యటనను విజయవంతం చేద్దాం..

**పత్తికొండ,జనవరి 25,ప్రభాతవార్త :** ఈ నెల 29వ తేదీన కర్నూలు నగరంలో జరిగే వైఎస్ షర్మిల పర్యటనను విజయవంతం చేద్దామని కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు బాబురావు, మాజీ మంత్రి మారెప్ప,పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ క్రాంతినాయుడులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి బొమ్మ పెట్టుకుని ఎన్నికల్లో ప్రచారం చేయకూడదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఏపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విస్తృతంగా పర్యటిస్తుందని అందులో భాగంగా ఈ నెల 29న కర్నూలులో పర్యటించనున్నట్లు తెలిపారు. వైఎస్ షర్మిల పర్యటనకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బతుకన్న,లాల్ జార్,వెంకటేష్,అబ్దుల్, విక్రమ్ నాయుడు,ఏవి నాయుడు,ఉసేన్,రహిమాన్,నాగార్జున,షఫీ,ప్రశాంత్, రహిమాన్,మహమ్మద్ తదితరులున్నారు.



